# శ్రీ ఆంజనేయ దండకము

శ్రీ ఆంజనేయం - ప్రసన్నాంజనేయం - ప్రభాదివ్యకాయం - ప్రకీర్తిప్రదాయం - భజేవాయుపుత్రం - భజేవాలగాత్రం - భజేహం పవిత్రం - భజేసూర్యమిత్రం - భజే రుద్రరూపం - భజే బ్రహ్మతేజంబటంచున్ - ప్రభాతంబుసాయంత్రంబు - నీనామ సంకీర్తనల్ జేసి - నీరూపువర్ణించి - నీమీద నేదండకం బొక్కటిన్ - జేయనూహించి - నీమూర్తినిన్గాంచి - నీ సుందరంబెంచి నీ దాసదాసుండనై - శ్రీరామభక్తుండనై - నిన్ను నేగొల్చెదన్ - నీకటాక్షంబునన్ జూచితే - వేడుకల్ జేసితే - నా మొరాలించితే - నన్ను రక్షించితే - అంజనాదేవిగర్భాన్వయా - దేవ - నిన్నెంచ నేనెంతవాడన్- దయాశాలివైజూచితే - దాతవై బ్రోచితే - దగ్గరన్నిల్చితే - తొల్లి సుగ్రీవుకు న్మంత్రివై స్వామికార్యార్థమం దుండి- శ్రీరామసౌమిత్రులంజూచి - వారిన్ విచారించి - సర్వేశుపూజించి - యబ్భానుజుల బంటుగావించి - యవ్వాలినింజంపి - కాకుత్థ్సతిలకున్ - దయాదృష్టివీక్షించి - కిష్కింధకేతెంచి - శ్రీరాముకార్యార్థమై - లంకకేతెంచియున్ - లంకిణిన్జంపియున్ - లంకయున్గాల్చియున్ - భూమిజన్ జూచి - యానందముప్పొంగ - నా యుంగరంబిచ్చి - యారత్నమున్ దెచ్చి శ్రీరాముకున్నిచ్చి - సంతోషితున్ జేసి - సుగ్రీవుడా యంగదా జాంబవంతాది - వీరాదులం గూడి - యాసేతువున్ దాటి - వానరుల్ మూక పెన్మూకలై - దైత్యులన్ ద్రుంచగా - రావణుండంత - కాలాగ్ని రూపోగ్రుడై కోరి బ్రహ్మాండమైనట్టి - యాశక్తియున్ వేసి - యాలక్ష్మణున్ మూర్ఛనొందించగా - నప్పుడేబోయి సంజీవియున్ దెచ్చి - సౌమిత్రికిన్నిచ్చి - ప్రాణంబురక్షించగా - కుంభకర్ణాది న్వీరులన్ బోరి - శ్రీరాము బాణాగ్ని వారందరున్ - రావణున్ జంపగా - నంతలోకంబులానందమైయుండ - నవ్వేళలందు - న్విభీషణన్ - వేడుకన్ వచ్చి పట్టాభిషేకంబు జేయించి సీతామహాదేవినిన్ దెచ్చి - శ్రీ రాముతో జేర్చి- యయోధ్యకున్ వచ్చి- పట్టాభిషేకంబు - సంరంభమైయున్న నీకన్న - నాకెవ్వరున్ - కూర్మిలేరంచు- మన్నించినన్ - శ్రీరామభక్తిప్రశస్తంబుగానిన్ను - నీనామసంకీర్తనల్ జేసితే - పాపముల్ బాయునే - భయములునీర్దునే - భాగ్యముల్గల్గునే - సకల సామ్రాజ్యముల్ - సకల సంపత్కరమ్ము ల్దగం గల్గవే వానరాకార - యోభక్తమందార - యోపుణ్యసంచార - యోధీర - యోవీర - నీవేసమస్తంబు - నీవేమహాఫలముగా వెలసి - యా తారకబ్రహ్మమంత్రంబు - పఠియించుచున్ సంధానమున్ జేయుచున్ స్థిరముగా వజ్రదేహంబునుందాల్చి - శ్రీరామ శ్రీరామ యంచున్ - మనః పూతమై - ఎప్పుడున్ తప్పకన్ దలతు - నాజిహ్వాయందుండియుం నీదీర్ఘదేహంబు - త్రైలోకసంచారివై - రామనామాంకితధ్యానివై - బ్రహ్మవై - బ్రహ్మతేజంబునన్- రౌద్రనిజ్వాల కల్లోల - హావీర హనుమంత - ఓంకార ఓంకార శబ్దంబులన్- క్రూరసర్వగ్రహ భూతప్రేతపిశాచ - శాకినీఢాకినీ -మోహినీ గాలిదయ్యంబులన్ నీదువాలంబునన్ జుట్టి- నేలంబడంగొట్టి - నీ ముష్టిఘాతంబులన్ - బహుదండంబులన్ - రోమఖండంబులన్ ద్రుంచి కాలాగ్నిరుద్రుండవై - బ్రహ్మప్రభాభాసితంబైవ - నీదివ్య తేజంబునన్ జూపి రార నాముద్దు కుమారా యంచు దయాదృష్టి వీక్షించి నన్నేలు నా స్వామి నమస్తే, సదా బ్రహ్మచారీ నమస్తే, వ్రతపూర్ణహారీ నమస్తే వాయుపుత్రా నమస్తే నమోనమః- నీదివ్య క్షేత్రంబునైయొప్పు శ్రీతాడుబందుపురంబందు - (ఇచటతాము పూజించు హనుమాన్ నామమును ఉచ్చరించుకోవచ్చును) నీనోర్మిదర్శించి హర్షించు - నీభక్తబృందంబులన్ జేటి - దయాదృష్టివీక్షించి -